పత్రికాప్రకటన కాకినాడ, నవంబర్ 4, 2019

**ఇండో-అమెరికన్ త్రివిధ దళాల కసరత్తుకు ఏర్పాట్లు సిద్ధం.**

నవంబర్ 15 నుండి 22వ తేదీ వరకు కాకినాడ బీచ్ సమీపంలోని నేవెల్ ఎన్ క్లేవ్ వద్ద జరుగనున్న ఇండో అమెరికన్ త్రివిధ దళాల కసరత్తుకోసం ఏర్పాట్లు చేపడుతున్నట్లు విశాఖపట్నం నేవెల్ వైస్ అడ్మిరల్ ఎస్.ఎన్.ఘర్మోడే తెలిపారు. సోమవారం కాకినాడ బీచ్ వద్ద గల నేవెల్ ఎన్ క్లేవ్ వద్ద జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి, ఎస్.పి. అద్నాన్ నయీమ్ అస్మితో కలిసి వైస్ అడ్మిరల్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ త్రివిధ దళాల కసరత్తులో పాల్గొనే ఇండియన్ ఆర్మీ స్టాఫ్ ఇప్పటికే కాకినాడ ఎన్ క్లేవ్ ప్రాంతానికి చేరుకుని, కసరత్తులు మొదలుపెట్టారన్నారు. ఈ కసరత్తులో యు,.ఎస్.మెరైన్ లు కూడా పాల్గొనే అవకాశం ఉన్నందున నేవెల్ ఎన్ క్లేవ్ తీర ప్రాంతం నుండి నాలుగున్నర కిలోమీటర్ల మేర జన సమూహం, మత్స్యకారుల పడవలను నిలుపుదల చేయాలని మత్స్యశాఖ అధికారులకు సూచించారు. అదే విధంగా ఈ ప్రాంతం పరిశుభ్రతతో పాటు భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి, ఎస్.పి. నయీమ్ అస్మీలను వైస్ అడ్మిరల్ కోరారు. ప్రకృతి వైపరిత్యాల సమయంలో ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ అధికారులు రక్షణ సహాయ కార్యక్రమాలు చేపట్టే ఈ కసరత్తుల నిర్వహణ సమయంలో ఈ ప్రాంతంలో జన సంచారం, వాహన సంచారం లేకుండా చూడాలన్నారు. ఈ మేరకు స్థానిక ప్రజలకు, మత్స్యకారులకు అవగాహన కల్పించాలని వైస్ అడ్మిరల్ ఘర్మోడే కోరారు.

ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ ఈ కసరత్తు నిర్వహణకు జిల్లా యంత్రాంగం నుండి పూర్తి సహాయం అందిస్తామని, నేవెల్ ఎన్ క్లేవ్ ప్రాంతంలో బ్లీచింగ్ చల్లడం తో పాటు, పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని డిపిఓ నాగేశ్వరరావు నాయక్ కు కలక్టరు సూచించారు. విశాఖపట్నం నుండి హెలికాప్టర్ ద్వారా నేవెల్ ఎన్ క్లేవ్ కు చేరుకున్న వైస్ అడ్మిరల్ కు కలక్టర్ , ఎస్.పి.లు స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో నేవెల్ కమాండర్లు రాహుల్ శంకర్, సుజిత్ రెడ్డి, కర్నల్ యం.ఎస్.గ్రేవాల్, 19వ బెటాలియన్ చెన్నై రెజ్మెంట్, లెఫ్టనెంట్ కమాండెంట్ ప్రభాత్, లెఫ్టెనెంట్ వి.నాయక్, లెఫ్టెనెంట్ రామకృష్ణ, ఆర్.డి.ఓ. చిన్ని కృష్ణ, పంచాయతీ రాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )